పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంతో పాటు పట్టణంలోని మొత్తం 24 హైస్కూళ్లలో 87 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 691 మంది విద్యార్థులకు గాను 601 మంది ఉత్తీర్ణలయ్యారు.

మైనార్టీ గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత

నల్లగొండ రూరల్: పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 63 మంది విద్యార్థినులకు గాను 63 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షాహిన్ షేక్ తెలిపారు. నారగోని ఉమ 10 జీపీఏ సాధించారన్నారు.

సత్తా చాటిన ఏకలవ్య విద్యార్థులు

నల్లగొండ: పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ఏకలవ్య స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించింది. 16 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. 8 మంది 9.8 జీపీఏ, 15 మంది 9.7 జీపీఏ, 17 మంది 9.5, 10 మంది 9.3, 15 మంది 9.2, 12 మంది 9 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, వాణి అభినందించారు.

ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

పట్టణంలోని ఆదిత్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. సింధూర, వడాల ఉమ 10 జీపీఏ సాధించగా, పలువురు విద్యార్థులు 9 పైగా జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టి.విజయ, ప్రిన్సిపాల్ కిరణ్మయి, పాఠశాల డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, నాగమణి అభినందించారు.

ప్రతిభ చాటిన న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు


ఉమామహేశ్వరి


ఎండీ. త్వాహా

పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని న్యూ విజన్ స్కూల్ విజయభేరి మోగించింది. ఎండీ.త్వాహా 10, భువనగిరి ఉమామహేశ్వరి 10 జీపీఏ సాధించారు. పి.భవిశ్రీ 9.8 జీపీఏ, 19 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల వ్యవహర్త మారబోయిన శ్రీధర్, డైరెక్టర్ కుందూరు జ్యోతి, ప్రిన్సిపాల్ ఎం.రామారావు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయులు


విద్యార్థులను అభినందిస్తున్న సాందీప్ స్కూల్ యాజమాన్యం


టెన్త్ విద్యార్థులతో ఓక్ ట్రీ పాఠశాల యాజమాన్యం


విద్యార్థులను అభినందిస్తున్న స్రవంతి హైస్కూల్ కరస్పాండెంట్ రజనీకాంత్

గౌతమ్ స్కూల్..

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అధిక మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. అక్షితారెడ్డి, జ్యోత్స్నతో పాటు పలువురు 10 జీపీఏ సాధించారు. నలుగురు 9.8 జీపీఏ, 8 మంది 9.5 జీపీఏ సాధించారు. అధిక మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్.రమేష్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు ఫిరోజ్, అజూబా, వీరయ్య, గోపి, శోభన్ అభినందించారు.

సాందీప్ విద్యార్థుల ప్రతిభ

పట్టణంలోని సాందీప్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పి.రేష్మా, ఆర్.ప్రజ్ఞిత, ఎం.సిరి 10 జీపీఏ సాధించారు. 32 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల వ్యవహర్త జి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రేరణ విద్యార్థుల హవా

పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ప్రేరణ హైస్కూల్ విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. వి.భవిష్యశ్రీ 10 జీపీఏ సాధించగా, రుత్విక్‌రెడ్డి, ఆకాంక్ష, నందిని 9.8 జీపీఏ సాధించారు. 13 మంది విద్యార్థులు 9.7 జీపీ సాధించారు. మరో 51 మంది 9.5 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న న్యూస్ స్కూల్ చైర్మన్ అనంతరెడ్డి

ప్రతిభ చాటిన 'స్రవంతి' విద్యార్థులు

నల్లగొండ: పట్టణంలోని స్రవంతి హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. 59 మంది విద్యార్థుల్లో 30 మంది విద్యార్థులు నుంచి 9 నుంచి 10 జీపీఏ సాధించారు. ముగ్గురు 9.8, మరో ముగ్గురు 9.7 జీపీఏ సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ వారణాసి రజనీకాంత్, ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణ అభినందించారు.

న్యూస్ స్కూల్ ప్రభంజనం

నల్లగొండ పట్టణంలోని న్యూస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కె. శరణ్య 10 జీపీఏ, దీపిక, బి.కీర్తన, ఎండీ.హుస్సేన్, లోకేష్‌లు 9.8 జీపీఏ సాధించారు. 34 మంది విద్యార్థులు 9 జీపీఏ, 30 మంది విద్యార్థులు 7 జీపీఏ సాధించారని, మొత్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రేరణ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్

ఎంవీఆర్ విద్యార్థుల విజయకేతనం


సరస్వతి


యశ్వంత్


సుస్మిత

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని ఎంవీఆర్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. అధిక మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 8 మంది 9.8, 14 మంది 9.7 జీపీఏ సాధించారు. సబ్జెక్టుల వారీగా 102 మంది 10 జీపీఏ సాధించారు. విద్యార్థులను స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ కొలనుపాక రవికుమార్ అభినందించారు.

సత్తా చాటిన ఓక్ ట్రీ విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. 51 విద్యార్థులకుగాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గడ్డం మానీష్‌రెడ్డి, మార్తు శ్రీనిత్య, దామెర సాయి కార్తీక్‌సేన్, శ్రీరామదాసు వర్షిత, జాల అఖిల్ 10 జీపీఏ సాధించారు. అదేవిధంగా 8 మంది 9.8, 10 మంది 9.7 జీపీఏ సాధించినట్లు చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి


మాస్టర్స్ స్కూల్ విద్యార్థిని అభినందిస్తున్న డీఈఓ

కనగల్ : మండల వ్యాప్తంగా 320 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 300 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలకు చెందిన తాటికొండ శివ 10 జీపీఏ సాధించాడు.

తిప్పర్తి మండలంలో 87 శాతం ఉత్తీర్ణత

రామగిరి(నల్లగొండ): పదో తరగతి ఫలితాల్లో తిప్పర్తి మండలంలో 87 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 15 పాఠశాలల్లో 376 మంది విద్యార్థులకు 328 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. తిప్పర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వంద శాతం సాధించారు.

శాలిగౌరారంలో 99.04 శాతం ఉత్తీర్ణత

శాలిగౌరారం: ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో మండలంలో 99.04 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 308 మంది ఉత్తీర్ణులయ్యారు. పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.ప్రవళిక, నూక సాయిగణేశ్ 10 జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : పట్టణంలోని సాంఘిక గురుకుల పాఠశాలలో 79 మందికిగాను 79 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. సీహెచ్.సేతు, సీహెచ్.సంఘీ, సీహెచ్.సుష్మిత 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ ఎం.సునీత తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో 57 మందికి 57 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. సాత్విక, కావేరి 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.స్రవంతి తెలిపారు.

కట్టంగూర్‌లో 93.06 శాతం

కట్టంగూర్ : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. చిన్నపురి గ్రామంలో గల జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల(చందుపట్ల)కు చెందిన ఆర్.హేమ 10 జీపీఏ సాధించింది.

నార్కట్‌పల్లి : మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాద్యమంలో 224 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 213 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ కె నర్సింహ తెలిపారు. తెలుగు మాద్యమంలో 45 మంది విద్యార్థులు హాజరు కాగా 44 ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

కేతేపల్లిలో 98.69 శాతం

కేతేపల్లి: పదోతరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలో 98.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 382 మంది విద్యార్థులు ఈ ఏడాది వార్షిక పరీక్షలకు హాజరుకాగా 377 మంది ఉత్తీర్ణత సాధించారు.

చిట్యాలలో 90.82 ఉత్తీర్ణత శాతం

చిట్యాల: మండల వ్యాప్తంగా జెడ్పీహెచ్‌ఎస్‌లోని 327 మంది విద్యార్థులకు గాను 297 (90.82 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఇన్‌చార్జ్ విద్యాధికారి నర్సింహ తెలిపారు. నేరడ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు కందగట్ల కీర్తన, పొట్టబత్తిని పణిశ్రీ 10 జీపీఏ సాధించారు

మునుగోడులో 95.96 శాతం

మునుగోడు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు 95.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 446 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 428 మంది ఉత్తీర్ణులయ్యారు. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థిని కె. శ్రీనిధి, సీహెచ్ ప్రణీత, సీహెచ్ నివేదితలు 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

మర్రిగూడ: మండల వ్యాప్తంగా మొత్తం 292 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల మొదటి ర్యాంక్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని మాదగోని కావ్య 9.7 జీపీఏ సాధించింది.

ఆయిల్ పామ్ తోట దగ్ధం

రామగిరి(నల్లగొండ) : ప్రమాదనశాత్తు నిప్పంటుకొని ఆయిల్‌పామ్ తోట దగ్ధమైంది. ఈ ఘటన తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తీగల నర్సింహారావు 5ఏళ్లుగా 5ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నాడు. కాగా తోటకు దూరంగా ఉన్న కాలువలో ఉపాధిహామీ కూలీలు పని చేసి కంపకు నిప్పు పెట్టి భోజనాలు చేసేందుకు ఇంటికి వెళ్లారు. అనంతరం వీచిన గాలికి ఆయిల్‌పామ్ తోటకు మంటలు అంటుకున్నాయి. గమనించిన యజమాని నల్లగొండ ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అదుపు చేశారు. కాగా అప్పటికే 40చెట్లు కాలిపోయాయి.

విద్యుత్ స్టార్టర్లు..

కేతేపల్లి: వరి కొయ్యలకు అంటించిన నిప్పు తీవ్ర రూపం దాల్చి లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఈ సంఘటన మండలకేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లి నుంచి కొండకిందిగూడెం వెళ్లే దారిలో బొందవాగు సమీపంలో వ్యవసాయ భూముల్లో వరి కొయ్యలు తగులబెట్టేందుకు మంగళవారం గుర్తు తెలియని రైతులు నిప్పు వేశారు. గాలులు వీయడంతో మంటలు దాదాపు 50 ఎకరాల భూముల్లో ఉన్న వరి కొయ్యలకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో జటంగి బొబ్బయ్య, జటంగి లింగయ్య, జటంగి తిరుపతయ్యలతో పాటు పలువురు రైతులకు చెందిన విద్యుత్ సర్వీసు వైర్లు, విద్యుత్ స్టాటర్లు, పొలాలకు నీరు అందించే ప్లాస్టిక్ పైపులు, వరిగట్టి కట్టలు అగ్నికి ఆహుతయ్యాయి.

ఓటింగ్ శాతం పెరగాలి

నకిరేకల్ : పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్యపరచాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సమస్యలు పరిష్కరిస్తా

రామగిరి(నల్లగొండ): ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నల్లగొండ, వరంగల్, ఖమ్మ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు.

ఉపాధి పనుల తనిఖీ

నకిరేకల్, కట్టంగూర్ : కట్టంగూర్ పెద్దచెరువు వద్ద, నకిరేకల్ మండలం నోముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను రాష్ట్ర ప్రత్యేక అధికారి(చీఫ్ విజిలెన్స్ అఫీసర్) కె.ఉష మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ నవీన్, క్లస్టర్ ఏపీడీ బీఎల్‌ఎన్ రావు, ఎంపీడీఓలు జ్ఞానప్రకాశ్‌రావు తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేత

నల్లగొండ క్రైం: విధి నిర్వహణలో మృతి చెందిన వారి కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులు ఎస్పీ చందనా దీప్తి మంగళవారం అందజేశారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఎల్లారెడ్డి సతీమణి దివ్యకు పోలీసు భద్రత కింద రూ.8 లక్షల చెక్కు, నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా చేస్తూ చర్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిశోర్ భార్య అనూషకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రమాద బీమా కింద రూ.30 లక్షల చెక్కును ఎస్పీతో కలిసి బ్యాంకు అధికారులు అందజేశారు. డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు.